విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
సోమవారం 11 మార్చి 2024 8 పేజీలు

ప్రజలే నాకు ఎన్నికల స్టార్ క్యాంపెయినర్లు

- మేదరమెట్ల సిద్ధం సభలో కేడర్‌కు సీఎం జగన్ దిశా నిర్దేశం
- జనసంద్రంగా మారిన సభా ప్రాంగణం
- ర్యాంప్‌పై తిరుగుతూ ప్రజలకు అభివాదం
- నాలుగు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్
- క్యాడర్‌లో ఉత్సాహం నింపిన సీఎం జగన్ 'సిద్ధం' సభ

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల :
బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో ఆదివారం వైసీపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిద్ధం సభ విజయవంతమైంది. బాపట్ల, ప్రకాశం, పల్నాడు, గుంటూరు, నెల్లూరూ జిల్లాల నుంచి సుమారు 44 నియోజకవర్గాల ప్రజలు సిద్ధం సభకు హాజరైయ్యారు. సీఎం జగన్ చేపడుతున్న ఆఖరి సిద్ధం సభ కావటంతో భారీ అంచనాలతో పార్టీ క్యాడర్ సభను అత్యంత పకడ్బందీగా ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ నేను చంద్రబాబులా ఏ పార్టీతో కూడా పొత్తు పెట్టుకోవటం లేదని ఒక్కడినే ఎన్నికల కురుక్షేత్రంలో తలపబడోతున్నానని ప్రకటించారు. నాకు చంద్రబాబుకు ఉన్నట్లు స్టార్ క్యాపెయినర్లు లేరని ప్రజలే రానున్న ఎన్నికలకు స్టార్ క్యాంపెయినర్‌లను తెలిపారు. బిందువూ బిందువూ సింధువైనట్లుగా నా మీద, మన పార్టీ మీద నమ్మకంతో చేయి చేయి కలిపి ప్రభంజనంలా ఇక్కడికి సిద్ధం అంటూ ఉప్పెనలా తరలి వచ్చిన ఈ జన సమూహం ఓ మహాసముద్రంలా ఇక్కడి నుంచి చూస్తే కనిపిస్తోందన్నారు. ఈ మేదరమెట్లలో కనిపిస్తోంది ఓ జన సముద్రం ఓ జన ప్రవాహం ఇంటింటి అభివృద్ధిని, సామాజిక వర్గాల సంక్షేమాన్ని, పేదలందరి ఆత్మగౌవరాన్ని మొత్తంగా రాష్ట్ర ప్రగతిని ఇలాగే కాపాడుకుని మరో ఐదేళ్లు ఈ ప్రయాణాన్ని కొనసాగించేందుకు మద్దతు పలకాలని కోరారు. ప్రజా సైన్యానికి, ఇక్కడున్న ప్రతి గుండె చప్పుడుకీ సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. మరికొన్ని రోజుల్లో జరగబోతున్న ఎన్నికల మహాసంగ్రామానికి, ఆ సంగ్రామంలో పేదవాడి భవిష్యత్‌ను కాపాడేందుకు

మిగతా 2 లో ...

నేడు సీపీఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

హాజరుకానున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-ఒంగోలు : సీపీఐ ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశం సోమవారం ఒంగోలులోని మల్లయ్యలింగం భవన్‌లో నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో దేశ రాజకీయ పరిస్థితులు, సీపీఐ విధానం అనే అంశంపై రామకృష్ణ ప్రసంగిస్తారని తెలిపారు. జిల్లాలోని సీపీఐ శ్రేణులు విస్తృతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

5లో

తెలుగు ప్రజల భవిష్యత్తే చంద్రబాబు లక్ష్యం : ఏలూరి

కలిసి పని చేద్దాం విజయం సాధిద్దాం

టీడీపీ, జనసేన, బీజేపీ ఆత్మీయ సమావేశంలో దామచర్ల, రియాజ్

విశాలాంధ్ర-ఒంగోలు : తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపిల కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి విజయాన్ని దక్కించుకుందామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు అసెంబ్లీ నియోజక వర్గం టిడిపి అభ్యర్థి దామచర్ల జనార్దన్ రావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు పిలుపునిచ్చారు. ఒంగోలులోని పాటిబండ్ల గోపాలస్వామి కన్వెన్షన్ హాలులో ఆదివారం ఒంగోలు నియోజక వర్గం స్థాయి తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ జిల్లా మీడియా కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్ర రాక్షస పాలనను అంతమొందిద్దాం అన్నారు. జగన్ పాలనలో ఏ వర్గ ప్రజలు ఆనందంగా లేరు అన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా నియంత పాలన సాగుతుందన్నారు. జిల్లాలో రూ.25 వేల కోట్లతో పేపర్ పరిశ్రమకు చంద్రబాబు శ్రీకారం చుట్టి, జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాలు

మిగతా 2 లో ...

ఆర్టీసీ బస్సులన్నీ..సిద్ధం సభకే?

- ఇబ్బంది పడ్డ ప్రయాణీకులు
- బోసిపోయిన ఆర్టీసి డిపోలు
- అందుబాటులో బస్సులు లేకపోవడంతో ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ప్రయాణీకులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :
సిద్ధం సభ దేవుడెరుగు.. ప్రయాణీకులు మాత్రం నరకయాతన అనుభవించారు... మేదరమెట్లలో వైయస్ఆర్ సీపీ ఏర్పాటు చేసిన సిద్ధం సభకు శనివారం రాత్రి నుంచే ఆర్టీసి బస్సులు తరలివెళ్లడంతో ప్రయాణీకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లాలోని ఆర్టీసి బస్సులతో పాటు ప్రైవేటు, స్కూళ్లు, కాలేజీల బస్సులను కూడా సిద్ధం సభకు తరలించారు. జిల్లాలోని ఒంగోలు, దర్శి, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి ఆర్టీసి డిపోల నుంచి మొత్తం 290 ఆర్టీసీ సర్వీసులు పల్లెవెలుగు, సూపర్ లగ్జరీ, హైటెక్, ఎక్స్‌ప్రెస్ వంటి ఆర్టీసీ బస్సులన్నింటిని సిద్ధం భకు కేటాయించు కున్నారు. దీంతో ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించే ప్రయాణీకులు వారి గమ్యస్థానాలకు వెళ్లేందుకు అవకాశం లేక ఆర్టీసి బస్టాండ్‌లో పడిగాపులు కాసారు. శనివారం రాత్రి 9 గంటలకు ఆర్టీసి డిపోల నుంచి బస్సులను చుట్టుపక్కల గ్రామాలకు తరలించారు.

దీంతో రాత్రి నుంచే ఆర్టీసి సర్వీసుల సమస్య ప్రయాణీకులకు ఎదురైంది. ఇప్పటికే ఆర్టీసి పీకల్లోతు నష్టాల్లో కూరుకుపోయింది. దీనికి తోడు గడిచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సభలు పెడితేనే ఆర్టీసి సర్వీసులను కేటాయించడం పరిపాటిగా మారింది. జిల్లా వ్యాప్తంగా ముఖ్యమంత్రి సభలకు ఆర్టీసి బస్సులు పెట్టిన అద్దె కోట్లలో ఆర్టీసికి చెల్లించాల్సి ఉంది. అయినా కూడా సిద్ధం సభకు జిల్లాలోని 290 ఆర్టీసి సర్వీసులను కేటాయించడం జరిగింది. సభ ఆదివారం మధ్యాహ్నం 4 గంటలకయితే ఆర్టీసి సర్వీసులను మాత్రం శనివారం రాత్రి పది గంటలకే ఆర్టీసి డిపోలకు పల్లెలకు తరలించారు. రెండు రోజులు శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు ప్రయాణీకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిద్ధం సభ పేరుతో ఆర్టీసి సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ముందుగా తెలియపరచకుండానే ఇష్టా రీతిలో బస్సులు కేటాయిస్తే ఎలా అంటూ అధికారుల తీరుపై ప్రయాణీకులు ఆర్టీసి బస్టాండ్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సులను పూర్తిస్థాయిలో సిద్ధం సభకు కేటాయించడంతో జిల్లాలోని ఆర్టీసీ డీపోలు బోసిపోయాయి. బెంగుళూరు, హైదరాబాదు, చెన్నై నుంచి వచ్చే ఏసీ గరుడ తప్ప ఆర్టీసి డిపోల్లో జిల్లాకు సంబంధించిన ఒక్క బస్సు కూడా కన్పించకపోవడం విశేషం.

ఘనంగా రథోత్సవం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మహా శివరాత్రి మహోత్సవం పురస్కరించుకొని 3వరోజు రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం కార్యనిర్వాహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సుబ్బారావు, సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోలీస్ సిబ్బంది సీఐ సుబ్బారావు, యస్ఐ సాంబ శివయ్య ఆధ్వర్యంలో పటిష్ఠమైన బందోబస్తు నిర్వహించారు. ముందుగా ఉత్సవ మూర్తులను శివాలయం వద్దనుండి రథం వరకు పల్లకిలో ఊరేగించారు. అనంతరం ఆలయ సభ్యులు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి దంపతులను పారువేట మంటపం వరకు రథంతో అశేష జన సంద్రంతో మధ్యలో ఊరేగించారు. అనంతరం ఓం నమః శివాయ ఓం నమః శివాయ అనే నినాదాలతో పరిసర ప్రాంతాలు మారు మ్రోగాయి. యంఅర్ఓ రామకృష్ణ శివ ప్రసాద్, అర్ఐ ముకుంద హరి అన్ని శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం మేదరమెట్ల వద్ద ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన నాలుగవ సిద్ధం సభకు హనుమంతునిపాడు మండల పరిధిలోని ఉన్న నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి ఆధ్వర్యంలో వైయస్సార్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, దద్దాల అభిమానులు, జగనన్న అభిమానులందరు కలసి ఆదివారం బస్సులు, కార్లు ఇతర వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగాజై జగన్ నినాదాలతో గ్రామాలలో మార్మోగాయి. అనంతరం మండల వైసీపీ ముఖ్య నాయకులు వాహనాలను జెండా ఊపి సిద్ధం సభకు తరలి వెళ్లారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర- త్రిపురాంతకం : రోడ్ ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మిట్టపాలెం గ్రామ సమీపంలో చేసుకుంది. ఈ ఘటనలో అలగముతల శ్రీను 23 అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతునిది త్రిపురాంతకం మండలం చేర్లోపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అలగముతల శ్రీను తన సొంత గ్రామం అయిన చేర్లో పల్లి గ్రామం నుండి పక్కనే వున్న మిట్టపాలెం గ్రామానికి పని వుందంటూ వెళ్ళాడు. అక్కడ నుండి త్రిపురాంతకం శివాలయం వద్ద జరుగు రథోత్సవానికి బయలుదేరాడు. మార్గం మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొని కొట్టుమిట్టాడుతున్నాడు. అది గమనించిన కొందరు ప్రయాణికులు 108కి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజలే నాకు ఎన్నికల స్టార్ క్యాంపెయినర్లు

(మొదటిపేజీ తరువాయి)

ఆ పేదవాడికి అండగా తోడుగా నిలబడేందుకు మీరంతా కూడా సిద్ధంగా ఉండాలన్నారు. పార్టీల పొత్తులతో బాబు ప్రజలే బలంగా మనమూ తలపడ బోతున్న తెలిపారు. జగన్ను ఓడించాలని వారు పేదల్ని గెలిపించాలని మనం చేయబోతున్న ఈ యుద్ధంలో మరో చారిత్రక విజయాన్ని సొంతం చేసుకోవడానికి మీరంతా సిద్దంగా ఉండాలన్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర, ఉత్తర కోస్తా రాయలసీమ సిద్ధంమని నేటి నుంచి దక్షిణ కోస్తా కూడా సిద్ధమే అన్నారు. జరగబోయే ఎన్నికల కురుక్షేత్రంలో ధర్మ, అధర్మాల మధ్య జరిగే ఎన్నికల యుద్ధం జరుగుతుందన్నారు. ఓటు అనే అస్త్రాన్ని ఇంటింటి అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి, పేద సామాజికవర్గాల అభివృద్ధికి, అడ్డు పడుతున్న పెత్తందార్ల మీద ప్రయోగించాల్సిన సమయం వచ్చేసిందన్నారు. నాకు, చంద్రబాబుకు ఉన్నట్టుగా పది మంది నటించే పొలిటికల్ స్టార్లు లేరని ప్రజలే నా స్టార్లు అన్నారు. రకరకాల పార్టీలతో పొత్తులు లేవని సింగిల్గా వెళుతున్నానని నక్షత్రాలు ఎన్నున్నాయో అంత మంది పేదింటి స్టార్ క్యాంపెయినర్లు నాకు ప్రతి ఇంట్లోనూ గడపలోనూ ఉన్నారన్నారు. మరో నాలుగు రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేస్తోందని చంద్రబాబు పార్టీలు, చంద్రబాబు జేబులో ఉన్న మరో పార్టీ వీరంతా కూడా మన మీద, మన పేదల భవిష్యత్ మీద వీరంతా దాడి చేయడానికి రెడీగా ఉన్నారన్నారు. వీరందరికీ సైన్యాధిపతులే తప్ప ఏ పార్టీలో కూడా సైన్యం ఎక్కడా లేదన్నారు. ఇందులో కొన్ని పార్టీలు గత ఎన్నికల్లో నోటాకు వచ్చినన్ని కూడా ఓట్లు రాని పార్టీలు ఉన్నాయన్నారు. తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని అన్యాయంగా విడగట్టిన పార్టీలు, రాష్ట్ర ద్రోహుల పార్టీలు, మరికొందరు ప్రజల చేతుల్లో చిత్తుగా ఓడిపోయిన పార్టీలు, వ్యక్తులు ఉన్నా రన్నారు. జాతీయ రాజకీయాలను తానే ఏలానని, స్టీరింగ్ కమిటీ చక్రం తానే తిప్పానని, ప్రధానుల్ని, రాష్ట్రపతుల్ని తానే నిర్ణయించానని ఒకప్పుడు చంద్రబాబు ఊదరగొట్టేవాడని మనకున్న ప్రజా బలం ముందు నిలబడలేక ఏపీలో తన సైకిల్ చక్రం తిరగడం లేదని ఢిల్లీకి దత్తపుత్రుడితో కలిసి వెళ్లి పడిగాపులుగాసి, ఢిల్లీలో మోకరిల్లుతున్న పరిస్థితులు చంద్రబాబుది అన్నారు. జగన్ అనే ఒక్కడు చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరుగెత్తించి ఉండకపోయి ఉంటే చంద్రబాబు ఇన్ని పొత్తుల కోసం ఎందుకు పాకులాడుతున్నాడని ప్రశ్నించారు. చంద్రబాబు పార్టీ అందర్నీ మోసం చేసి వెన్నుపోట్లు పొడిచి, గత పాపాలకు ఫలితం అనుభవిస్తూ తెగులు పట్టిన చెట్టులా చంద్రబాబు పరిస్థితి ఉందన్నారు. మాట తప్పకుండా మేనిఫెస్టోను ఓ బైబిల్గా, ఖురాన్గా, భగవద్గీతగా భావించి ఇంత వరకు ఎవరూ ఎప్పుడూ చేయని విధంగా పవిత్ర గ్రంథంగా భావించి 99 శాతం హామీలు అమలు చేసి ఆ నిజాయితీగా ఉన్నామన్నారు. చంద్రబాబుకు సైకిల్కు ట్యూబు టైర్లు చక్రాలే లేక తుప్పు పట్టిందని ఎద్దేవ చేశారు. పొత్తుల్లో భాగంగా ముందుగా ఒక ప్యాకేజీ ఇచ్చి దత్తపుత్రుడిని తెచ్చుకున్నాడని తెలిపారు. చంద్రబాబు కిచిడి వాగ్దానాలన్నీ కలిపాడని కర్ణాటకలో నుంచి కొన్ని, తెలంగాణ నుంచి కొన్ని వాళ్ల హామీలన్నీ కలిపి కిచడీ మేనిఫెస్టో తెచ్చాడున్నారు. 58 నెలల కాలంలో చేసిన ఖర్చు రూ.1.10 లక్షల కోట్లు మొత్తంగా డీబీటీ, నాన్ డీబీటీ కలిపితే 58 నెలల కాలంలో మనం 3.75 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. 2024 ఎన్నికల తర్వాత కూడా మనం అమలు చేస్తున్న కొన్ని పథకాలు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగాల్సిందే అన్నారు. మన రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా జరిగిందంటే అది కేవలం మీ జగన్కు మాత్రమే సాధ్యమైంది. అది కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యమైందన్నారు. ఇవన్నీ కొనసాగాలంటే మీరు ఓటు వేయడమే కాకుండా వంద మందికి చెప్పి ఓటు వేయించాలని కోరారు. అరడజను పార్టీలు, అరడజను బాణాలు ఎక్కుపెట్టాయని ఒంటరిగానే సింహంలా వెళుతున్నామనని తెలిపారు. 175కు 1725 25 ఎంపీలకు 25 ఎంపీలు గెలవడానికి మనమంతా కూడా సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్క ఇంటి నుంచి క్వాలిటీ చదువులు, గొప్ప చదువులు, అంతర్జాతీయ స్థాయి చదువులు చదివేలా ప్రతి పేద పిల్లాడికీ అవకాశం కల్పించడం, ఆ పేద పిల్లల బతుకులు మార్చాలన్నది నా కల లక్ష్యం అన్నారు. పేదవారికి సమానమైన అవకాశాలు సాధికారత కల్పించగలగాలన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేసి వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసురావాలని కోరారు. మంత్రులు మేరుగ నాగార్జున, విడుదల రజినీ, ఆదిమూలపు సురేష్, ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, నందిగం సురేష్, ఎమ్మెల్యేలు కోన రఘుపతి, కరణం బలరాం, అనిల్ కుమార్యాద్, వైవీ సుబ్బారెడ్డి, బాలినేని వాసు, మాజీ ఎమ్మెల్యే మేకతోటి సుచరిత తదితరులున్నారు.

కలిసి పని చేద్దాం.. విజయం సాధిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

కల్పించాలని అనుకుంటే అధి కారంలోకి వచ్చిన జగన్ ఆ పరిశ్రమను గుజరాత్ కు తరిమి వేశారన్నారు. నకిలీ మద్యాన్ని వ్యాపారం చేసి ప్రజల ప్రాణాలు తీశారు అన్నారు. ఇదేమని ప్రశ్నించిన టిడిపి నాయకులు పైన, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పైన కేసులు పెట్టారన్నారు. ఒంగోలులో అంబేద్కర్ భవనం ఆధునికరించి తక్కువ ధరలకే పేదలు ఫంక్షన్లు చేసుకునేందుకు తాము అను మతులు ఇస్తే, బాలినేని మాత్రం దానిని వేరే వారికి కాంట్రాక్ట్ ఇచ్చి అధిక ధరలు వసూలు చేస్తు వ్యాపారం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా చేపల మార్కెట్ ను నిర్మించి షాప్ అద్దెను మెయింటెన్సెస్ కోసం రూ.7 వందలు బాడుగ పెడితే బాలినేని మాత్రం వేరే వాళ్లకు కాంటాక్ట్ ఇచ్చి రూ.5 వేలు వరకు బాడుగ వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాకారుల కోసం ఎన్టీఆర్ కళాపరిషత్ నిర్మిస్తే, దానిలో కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని పేదలతో వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బాలినేనికి బ్లాక్ మెయిల్ చేయడం, బెదిరించటం మాత్రమే తెలుసునన్నారు. ఒంగోలులో స్థలం కొన్నా గ్యారంటీ లేదన్నారు. కోర్టులో ఉన్న భూములకు ఇంటి పట్టాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బాలినేనికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికలకు ఏడాది ముందే ఇంటి పట్టాలు ఇచ్చేవారు అన్నారు. టిట్కో గృహాలు పూర్తిచేసి పేదలకు అందించేవారన్నారు. బాలినేని తనయుడు జగన్ను మించిన దుర్మార్గుడు అన్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికి రెండు సెంట్లు భూమి ఇస్తామన్నారు. రూ.165 కోట్లతో నిర్మిస్తున్న తాగునీటి పైపులైను పూర్తి చేసి ఒంగోలు ప్రజలకు ప్రతిరోజు తాగు నీరు ఇస్తామన్నారు. 80 శాతం పూర్తయిన టిట్కో గృహాలను ఏడాదిలోపు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ముస్లింలకు అండగా నిలిచింది టిడిపి ప్రభుత్వమే అని అన్నారు. షాదీ ఖానా నిర్మించింది, ఈద్గా లు, ఖబరస్థానాలు తాము ఏర్పాటు చేసినవే అన్నారు. మసీదులకు మరమ్మతులు చేయించామన్నారు. లోన్లు ఇప్పించామన్నారు. ముస్లిం విద్యార్థులను విదేశీ విద్యకు పంపామన్నారు. వచ్చే ఎన్నికలు మంచి చెడుకు మధ్య జరిగేవి అన్నారు. ఫ్లెక్సీలు చించడం, స్టేజీలు కూల్చడం మాకు తెలుసు అన్నారు. అయితే సంస్కారం అడ్డు వస్తుందన్నారు. వాచ్ మెన్ లా పనిచేస్తున్న పోలీసులు రేపు తాము అధికారంలోకి రాగానే తమ వద్దకు రావాలనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అత్యుత్సాహం చూపద్దని హితవు పలికారు. ఒంగోలులోని అన్ని డివిజన్లోని కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి విజయాన్ని సాధించాలన్నారు. సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలిసిన వ్యక్తి అన్నారు. 0 నుండి 24 సీట్లతో అధికారంలో బాగా స్వామ్యం ఉండేలా పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరు స్వాగతిద్దాం అన్నారు. జనార్ధన్ గెలుపు కోసం టిడిపి కార్యకర్తలతో కలిసి, జనసేన పార్టీ కార్యకర్తలు పని చేయాలన్నారు. ప్రతి కార్యకర్త బాలినేని హటావో, ఒంగోలు కో బచావో నినాదంతో ముందుకు సాగుదాం అన్నారు. 2014 ఎన్నికల ఫలితాలను సాధించి ఒంగోలులో అభివృద్ధి పథంలో నడిపిద్దాం అన్నారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, మల్లగా రమేష్, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, టీవీ శ్రీరామమూర్తి, కొల్లిపల్లి సురేష్, వై వి సుబ్బారావు, ఎద్దు శశికాంత్ భూషణ్, నల్లమోతు గంగాధర్ రావు, కపిల్ భాష, రావుల పద్మజ, నాలం నర్సమ్మ, ఆర్ల వెంకటరత్నం, తమ్మిశెట్టి రమాదేవి, టి అనంతమ్మ, కామరాజు గడ్డ కుసుమకుమారి, జనసేన పార్టీ నాయకులు సుంకర సాయిబాబు, నాగిశెట్టి బ్రహ్మయ్య, చిట్యం ప్రసాద్, చనపతి రాంబాబు, ముత్యాల కళ్యాణ్, అడుసు మల్లి వెంకట్రావు, రాయపాటి అరుణ, బొందెల శ్రీదేవి, పల్లా ప్రమీల,రాయని రమేష్, కొక్కిలిగడ్డ రాజు తదితరులు ప్రసంగించారు.

చేపల, మటన్ మార్కెట్‌లను సందర్శించిన దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు: నగరంలోని చేపల, మటన్, కూరగాయలు మార్కెట్‌లను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన వ్యాపారులను వారి సమస్యల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ చేపల మార్కెట్‌ను నిర్మించింది తామే నని, తక్కువ ధరలకే షాపులు అద్దెకు ఇచ్చామన్నారు. అయితే ఇప్పటి ప్రభుత్వం పేదలతో వ్యాపారం చేస్తుందన్నారు. రూ.700 ఉన్న బాడుగను ఏకంగా రూ.5వేలు చేసి ప్రజలపై భారాలు వేస్తుందన్నారు. వచ్చేఎన్నికలలో టీడీపీని గెలిపించాలని, వైసీపీని ఇంటికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజా సమస్యలకు గొంతుకలా పార్లమెంట్ వేదికగా ప్రశ్నిస్తాను. శ్రమ శక్తికి నిర్వచనమైన కార్మిక లోకాన్ని చులకనగా చూడకూడదని ఈ ప్రభుత్వానికి తెలిసి రావాలి. సిస్టమ్, వ్యక్తుల బలహీనతలను ఆసరా చేసుకుని ఈ ప్రభుత్వం వేధిస్తోందని టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారా జోషి సభ అధ్యక్షతన ఆదివారం జరిగిన ట్రేడ్ యూనియన్ నాయకులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో డా. పెమ్మసాని పాల్గొన్నారు. తాము 'ప్రజా శంఖారావం' ప్రచారంలో భాగంగా ప్రతీ గడపకు కూడా వెళ్తున్నామని, 30గజాల ఇళ్ళల్లో ఆరుగురు జీవిస్తుండటం చూసి చలించిపోయామ న్నారు. ఈ సమస్యలపై ఇతర సంపన్నులు సైతం ఆలోచించాలన్నారు. పేదరికం నిర్మూలనకు తన వంతు కృషి చేస్తానన్నారు. టీఎన్ టీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గుంటుపల్లి శేషగిరిరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన సమయం వచ్చిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఇసుక తదితర సమస్యలపై దృష్టి పెట్టాలని తెలిపారు. జనసేన నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేశ్ కుమార్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మదమంచి శ్రీనివాసరావు, ఆళ్ల హరి తదితరులు పాల్గొన్నారు.

యాదవులకు సముచిత స్థానం కల్పించాలి - బీద మస్తాన్‌రావు

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కుంచనపల్లి శ్రీ ఫార్చున్ గ్రాండ్ లో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగలరావు యాదవ్ అధ్యక్షతన జరిగింది. బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ 175 అసెంబ్లీ స్థానాలలో 25 పార్లమెంటు స్థానాలలో కనీసం బీసీలకు 10 సీట్లు కూడా లేకపోవడం అనేది చాలా బాధాకరమన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు ఏ రాజకీయ పార్టీ అయితే ప్రాధాన్యత ఇస్తుందో ఆ పార్టీలకి అండదండలు ఉంటాయన్నారు. ప్రతి జిల్లాలో శ్రీకృష్ణ మందిరం ఏర్పాటు చేయాలని అలానే రాజధానిలో 20 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా యాదవుల ఐక్యవేదికగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రతి జిల్లాలో శ్రీకృష్ణ మందిరం ఏర్పాటు చేయాలని అలానే రాజధానిలో 20 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని రాష్ట్రవ్యాప్తంగా యాద వుల ఐక్యవేదికగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగలరావు యాదవ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో విద్యా పరంగా వెనుకబడిన పశువుల కాపరుల పిల్లల విద్యాభివృద్ధి కొరకు ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాల న్నారు. యాదవ్ కార్పొరేషన్‌కు 2000 కోట్లు కేటాయిం చాలని అమరావతి రాజధానిలో 20 ఎకరాల భూమిని యాదవుల వసతి కోసం ప్రభుత్వమే పవనాన్ని నిర్మించాలన్నారు. రాబోయే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో 25 అసెంబ్లీ ఐదు పార్లమెంటు సీట్లు కేటాయించాలని మహాసభ తీర్మానించిందని తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళన ంలో మాజీ ఎమ్మెల్సీ స్వామి యాదవ్, టిటిడి పాలకమండలి సభ్యు లు మెరుసు నాగసత్య, అఖిల భారతీయ మహా సభ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్న రామచంద్ర యాదవ్, దానబోయిన సుందరరావు యాదవ్, రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర నాయకులు 20 జిల్లాల అధ్యక్షులు కార్యదర్శిలు పాల్గొన్నారు. కైకలూరుకి చెందిన బి ఎస్ ఆర్ యాదవ్‌ని అఖిల భారతీయ యాదవ మహా సభ రాష్ట్ర యువజన అధ్యక్షునిగా, తిరుపతి జిల్లాకి చెందిన బోయినశంకర్ యాదవ్‌ని యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

మతోన్మాదం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

-స్త్రీ విముక్తి సంఘటన సభలో వక్తల పిలుపు!

విశాలాంధ్ర-ఒంగోలు: శ్రామిక మహిళలపై యుద్ధాలతో సామ్రాజ్య వాదం, అణిచివేత, దాడులతో మతోన్మాదం సాగిస్తున్న దోపిడీకి, దాడులకు, హింసకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడుదామని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు తిరుమల పిలుపునిచ్చారు. మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా ఈ ఆదివారం ఈమనిపాలెంలో స్త్రీ విముక్తి సంఘటన ప్రకాశం జిల్లా కమిటీ అధ్వర్యంలో జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ, మహిళా సాధి కారత నినాదాలకే పరిమితమైందనీ, అది సాధించడానికి ఎన్నో పోరాటా లు చేయాల్సి ఉంటుందనీ అభిప్రా యపడ్డారు. ఈ సభలో ఎన్జీఒ సం ఘం మహిళా విభాగం జిల్లా అధ్య క్షులు కె.కోటేశ్వరమ్మలి మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినాన్ని శ్రామిక మహిళల దృక్పదంతో నిర్వహిస్తున్నందుకు స్త్రీ విముక్తి సంఘటనను అభినందించారు. మహిళలు సమాజానికి చేస్తున్న తోడ్పాటు విషయంలో సమాజం యొక్క ఆలోచనా విధానం మారాలని ఆమె అభిప్రాయపడ్డారు. రైతుకూలీ సంఘం (ఆం.ప్ర.) జిల్లా కార్యదర్శి ఎస్. లలిత కుమారి మాట్లాడుతూ ఆయిల్ వనరులపై సామ్రాజ్యవాదుల ఆధిపత్యం కోసం పాలస్తీనా మహి ళలు బలి చేయబడుతుంటే, మణి పూర్ మహిళలు అక్కడి అడవులలోని సంపదలపై బహుళజాతి కంపెనీల దోపిడి కోసం దాడులకు గురౌతు న్నారని తెలియజేశారు. ఈ విధానా లకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో స్త్రీ పురుషుల మధ్య ఉన్న అంతరాలు తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. జనసాహితి జిల్లా కార్యదర్శి ప్రసన్న మాట్లాడుతూ పాలస్తీనా యుద్ధంలో ఇప్పటివరకు రెండు లక్షల మంది మహిళలు-పిల్లలు చంపబడ్డారనీ, ఈ అమానుష యు ద్ధాలను రెచ్చగొట్టి ఆయుధాలు అమ్ము కుంటున్న అమెరికా సామ్రాజ్యవా దాన్ని ఓడిస్తేనే ప్రపంచ శాంతి సాధ్యమని స్పష్టం చేశారు. స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యదర్శి పి.శాంత కుమారి మాట్లాడుతూ గుజరాత్, మణిపూర్, ఉత్తరప్రదేశ్‌లలో మహిళ లపై జరిగిన అత్యాచారాల విష యంలో నోరు మెదపని ప్రధాన మంత్రి అయోధ్య, ద్వారక అంటూ ప్రజలను మతం చుట్టూ త్రిప్పుతున్నారని దుయ్యబట్టారు. స్త్రీ విముక్తి సంఘటన ప్రకాశం జిల్లా అధ్యక్షులు డి.రేణుక అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎన్జీఒ సంఘం మహిళా విభాగం జిల్లా కోశాధికారి వి.అంజనా దేవి పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు కొతరపు జనార్దన్ రావు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన సావిత్రి బాయి జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. వెనుకబడిన వర్గాల కు విద్యనందించడం ద్వారా వారి జీవితంలో మార్పునకు విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, భాజపా నాయకులు మస్తానావు, నాగేశ్వరరావు, తిరుపతి రాయుడు, మోహన్ గౌడ్, బోయిన శీను, గూడూరు శివరాం ప్రసాద్, గుమ్మ వెంకటేష్, పృథ్వీ రామారావు, శ్రీనివాస్ రెడ్డి, తారక రాముడు, రాయపాటి సంధ్య, కొమ్మనబోయిన రజిని, యర్రా శివనాగ మల్లేశ్వరి, కారంపూడి పద్మిని, భవాని, లావణ్య, శివకుమారి, లక్ష్మి, దేవీ వరలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద జరుగుతున్న సిద్ధం సభకు జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి సారథ్యంలో సభకు భారీగా 36 బస్సులలో భారీగా సభకు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో వైసీపీ నాయకులు మాజీ జెడ్పిటిసి రామన్న తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, నాగూర్ యాదవ్, కటికల వెంకటరత్నం, సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, గుడిపాటి పల్లి సర్పంచ్ కటికల రిబ్కా, దాదా సోమయ్య, పాణ్యం మురళి, తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

కాపు జాగృతి కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పెనుమాక గ్రామ కమిటీ ప్రమాణ స్వీకారం కాపు జేఏసీ నాయకులు జొన్న రాజేష్ ఆధ్వర్యంలో జరిగింది. పెనుమాక నూతన కాపు జాగృతి కమిటీ సభ్యుల చేత చందు జనార్ధన్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం 25 శాతానికిపైగా ఉన్న కాపులకు చట్టసభలలో అవకాశం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరడం జరిగిందని తెలిపారు. రాజకీయాలకతీతంగా పల్లె పల్లెలో కాపులు అందరూ సమైక్యంగా కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని గ్రామ కమిటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. జర్నలిస్టుతో పాటు 30 సంవత్సరాలుగా సామాజిక అంశాలపై పోరాడుతూనే ఉన్నానని, కాపు సోదరులు, కుటుంబ సభ్యులు విచ్ఛిన్నమైపోయారని వారందరిని ఒక తాటి మీదకు తీసుకురావడమే కాపు జాగృతి లక్ష్యమని అన్నారు. జొన్న రాజేష్ మాట్లాడుతూ ఉండవల్లి సెంటర్‌లో పది సంవత్సరాల క్రితం తొలగించిన రంగా విగ్రహాన్ని అక్కడే ఏర్పాటు చేయడానికి స్థలాన్ని కూడా ఎంపిక చేశామన్నారు. త్వరలో కాంస్య విగ్రహం నెలకొల్పుతామని అన్నారు. అది కాపు జాగృతి ఉండవల్లి కమిటీ విజయమని అన్నారు. పెనుమాక గ్రామ కమిటీ అధ్యక్షులుగా కోటిపల్లి తిరుమల రావు, సెక్రెటరీ పోలిశెట్టి నరసింహారావు, కోశాధికారి ముప్పెర ప్రవీణ్ కుమార్, సహాయ కార్యదర్శి చెక్కా నాని, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా పోలిశెట్టి వాసు, ముప్పెర శేషు, చెక్కా సతీష్, ఈమని సురేష్, తోటకూర ప్రభాకర్, ముప్పెర కృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు అల్లుడు సాంబశివరావు, కొండిశెట్టి రాజేంద్ర, రాష్ట్ర చిరంజీవి యువత కోశాధికారి అమిరిశెట్టి వెంకటేశ్వరరావు, ఉండవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కొప్పోలు ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి దాసరి దుర్గా మల్లేశ్వరరావు, గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని సంజీవరెడ్డి నగర్‌లోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 202-24 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కరస్పాండెంట్ పివి సుబ్బారెడ్డి పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో అప్సా నాయకులు కే రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాసులు, అకాడమిక్ ఇన్‌ఛార్జి బ్రహ్మం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంత్రి సురేష్ కనిపించడం లేదని పాంప్లెట్లు కలకలం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : 2019లో యర్రగొండపాలెం నియోజకవర్గంలో వైసీపీ నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచి మంత్రి పదవి పొందిన ఆదిమూలపు సురేష్ కనిపించడం లేదని యర్రగొండపాలెంలో పాంప్లెట్లు ఆదివారం కలకలం రేపింది. పట్టణంలోని పలు ప్రాంతాలతో పాటు కాలేజీ ఎదురుగా ఉన్న బస్సు షెల్టర్‌కు అంటించి అక్కడ కొన్ని పాంప్లెట్లు పడేశారు. దీంతో పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది. ఆచూకీ తెలిస్తే మాకు చెప్పండి యర్రగొండపాలెం ప్రజలు అంటూ పాంప్లేట్‌లో రాసి ఉంది. ఎవరు అంటించారనేది తెలియాల్సి ఉంది.

సిద్ధం సభకు మేదరమెట్ల తరలిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు చేపట్టిన చివరి సిద్ధం కార్యక్రమానికి తాళ్లూరు మండలంలో వైసీపీ శ్రేణులు భారీగా ఆదివారం మేదరమెట్లకు తరలి వెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి ఉదయం 11 గంటలకు వైసిపి నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక బస్సులు, వాహనాలలో, కొందరు ద్విచక్ర వాహనాలపై మేదరమెట్లకు తరలి వెళ్లారు. దర్శి అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు అన్ని గ్రామాలలో వైసీపీ శ్రేణులు భారీ సంఖ్యలో మేదర్ మెట్ల సిద్ధం సభకు తరలి వెళ్లారు .ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, సర్పంచులు మారం ఇంద్రసేనారెడ్డి, ఎస్.కె కాలేశావలి, సిహెచ్ సుబ్బారావు, ఉప సర్పంచ్ పులి ప్రసాదరెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ తూము వెంకట సుబ్బారెడ్డి, ఆధ్వర్యంలో వారి వారి గ్రామాల నుండి భారీగా తరలి వెళ్లారు.

సిద్ధం సభకు తరలిన నాయకులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం మేదరమెట్ల వద్ద తలపెట్టిన నాలుగవ సిద్ధం సభకు వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, బూచేపల్లి అభిమానులు, జగనన్న అభిమానులు ఆదివారం తరలి వెళ్లారు. దర్శి నియోజక వర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ముండ్లమూరు మండలం నుండి 70 బస్సు లు, 50 కార్లు, 500 ద్విచక్ర వాహనాలపై పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు. కార్యకర్తల కోసం అన్ని ఏర్పాట్లను బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి దగ్గరుండి పరిశీలించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండల ఇన్చార్జి కే వెంకటరత్నం, కాపా నరసింహారెడ్డి, బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి కార్యాలయ ప్రతినిధి సంధి రెడ్డి నరేందర్‌రెడ్డి లు దగ్గరుండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ ఇబ్బంది లేకుండా చేశారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే టిక్కెట్ కోసం

రేసులో ఐదుగురు

గాలి వెంకట రామిరెడ్డి | ఎస్‌కె సైదా | జావిద్ అన్వర్ | డీకె మస్తాన్

విశాలాంధ్ర- మార్కాపురం : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అయిదుగురు ఆశావాహులు పోటీ పడుతున్నారు. అందులో భాగంగా తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరుతూ వీరంతా ఆ పార్టీ రాష్ట్ర అధినేత్రి వైఎస్ షర్మిలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ఎమ్మెల్యే టిక్కెట్‌ను ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్న వారిలో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌కె సైదా, నియోజక వర్గ పార్టీ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు డి కె మస్తాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రెహానా భానులు వున్నారు. టిక్కెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారందరితో పిసిసి రాష్ట్ర అధినేత్రి షర్మిల విడి విడిగా సమావేశమై ప్రత్యేకంగా ఇంటర్యూ చేసి వారికున్న బల బలాలను, శక్తి సామర్థ్యాలను పరిగణలోకి తీసుకొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి చేసిన వారిని గుర్తించి టిక్కెట్ ఇవ్వడం జరుగుతుందని, ముఖ్యంగా అభ్యర్థిత్వం గురించి సర్వేలు కూడా చేయించిన తర్వాతే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పార్టీ అధినేత్రి షర్మిల నిర్మోహమాటంగా ఆశావాహులకు తెల్చి చెప్పినట్లు పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఎస్‌కె సైదా వామపక్ష విద్యార్థి సంఘమైన (ఏఐఎస్ఎఫ్) ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. విద్యాభ్యాసం అనంతరం టిడిపిలో చేరిన అయన అక్కడ ఇమడ లేక కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయన గతంలో నియోజక వర్గ పార్టీ ఇంచార్జీగా బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున మార్కాపురం నియోజక వర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. కర్నూలు పేపర్ మిల్లులో కార్మిక నేతగా వున్న గాలి వెంకట్రామిరెడ్డి వామపక్ష కార్మిక సంఘమైన సీఐటియు లోను కీలక పాత్ర పోషించిన అనంతరం మార్కాపురం ఏరియాలో సిపిఎం, ఆ పార్టీ ప్రజా సంఘాల ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించారు. అయితే ఈయన గత 6 నెలల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోటీలో ఉన్న మరో ఆశావాహులు సయ్యద్ జావిద్ అన్వర్, వీరి కుటుంబం మొట్టమొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో వున్న విషయం తెలిసిందే. మరో ఆశావహు అయిన డికె మస్తాన్ జిల్లా ఓబిసి కమిటీ అధ్యక్షులుగా పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ఈయన రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో రానిస్తునే మరో వైపు పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా పనిచేస్తున్న రెహానా భాను ఇటీవలే ఆ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. మహిళా కోటాలో తనకు టిక్కెట్ లభిస్తుందని రెహానా ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీల కలయిక చారిత్రాత్మకం

గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమిని పార్టీ సభ్యులుగా మేము అందరం స్వాగతిస్తున్నామని గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న క్లిష్ట పరిస్థితుల ఆధారంగా అధినేత చంద్రబాబు నాయుడు పొత్తు నిర్ణయం తీసుకున్నారని వైసీపీ నిరంకుశ పాలనను తుద ముట్టించేందుకు బీజేపీ-టీడీపీ-జెఎస్‌పి కలిసి పోటీ చేయనున్నాయన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడింది. అప్పులాంధ్ర ప్రదేశ్‌గా మార్చింది ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం. కులంతో సంబంధం లేకుండా బీసీలు, ఎస్సీ, ఎస్టీలపై దాడులు జగన్‌రెడ్డి ప్రభుత్వంలో జరిగాయి. వైసీపీ పాలనలో ప్రభుత్వం అంటే కేవలం జగన్‌రెడ్డి, విజయ సాయిరెడ్డి, సజ్జల రామకృష్ణరెడ్డి, ధనుంజయ్‌రెడ్డిగా మారిందని ఈ ప్రభుత్వంలో బీసీలను ఎంత హీనంగా చూశారో వైయస్ఆర్ సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణ మూర్తి మాటల్లోనే విన్నామన్నారు. బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటింది. మొన్న జరిగిన జయహో బీసీ కార్యక్రమం ద్వారా మరోసారి రుజువైంది. ఇంత అరాచక జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు మూడు పార్టీలు కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నాయి. టీడీపీపై కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలకు కూడా నమ్మకం కలిగింది. నారా చంద్రబాబు నాయుడు దార్శనికపాలన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రక్షనగా ఉంటుందని మేము నమ్మాము, అతి పెద్ద జాతీయ పార్టీతో పాటు దేశం మొత్తం మాకు మద్దతిస్తోందన్నారు.

పోస్టర్ ఏర్పాట్లు..టీడీపీ ట్రిక్

కొండపిలో లబ్ధిపొందాలని వైపాలెంలో బురద

విశాలాంధ్ర-ఒంగోలు : యర్రగొండపాలెంలో పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కనపడటం లేదంటూ వెలసిన పోస్టర్లపై మంత్రి కార్యాలయం తీవ్రంగా స్పందించింది. వైసీపీలోని ఒక వర్గం ఈ పోస్టర్లను ఏర్పాటు చేసిందని ప్రచారం చేయటాన్ని ఖండించింది. మంత్రి కనబడటం లేదని వైసీపీ వాళ్లు పోస్టర్లు వేయవలసిన అవసరం లేదని, మంత్రిగా, స్థానిక ఎమ్మెల్యేగా గత నాలుగున్నర ఏళ్లుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు. కొండపి సమన్వయకర్తగా మంత్రి సురేష్ వెళ్లిన తర్వాత ఎర్రగొండపాలెం సమన్వయకర్తగా చంద్రశేఖర్‌ను నియమించారని ఆయన వై.పాలెంలో అన్ని కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ఇదంతా టీడీపీ నాయకులు చేస్తున్న చీప్ పొలిటిక్స్ అని తెలిపారు. కొండపి ప్రజలకు మంత్రి సురేష్ గురించి తప్పుడు ప్రచారం చేయాలంటే ఎర్రగొండపాలెంలో బురద చల్లాలనేది టిడిపి కుట్ర అని పేర్కొన్నారు. దుష్ప్రచారం చేసి లబ్ధిపొందాలని చూస్తున్నారని ప్రజలు అమాయకులు కాదని తెలిపారు. ఈ పోస్టర్ల వ్యవహారం ప్రజల ముందు ఉంచుతామని హెచ్చరించారు.

డీప్‌బోరు ప్రారంభం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని చింతపూడి పంచాయితీలో ఎస్సీ కాలనీ వాసులు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటి సమస్యపై స్థానిక టీడీపీ నాయకులు గుంటిమడుగు శ్రీనివాసవర్మకు తెలియచేయగా తాము తమ కాలనీకి నీటి సమస్య తీవ్రంగా ఉందని నీటి సమస్యను తీరిస్తే వచ్చే ఎన్నికల్లో మీరు చెప్పినట్లు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి ఓట్లు వేస్తామని తెలియచేశారు. అదే విధంగా కనిగిరి టీడీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలియచేయడంతో స్పందించిన గుంటి మడుగు శ్రీనివాసవర్మ సుమారు రెండు లక్షల రూపాయలు తన సొంత దబ్బులతో డీప్‌బోరు వేయించి మోటరు, పైప్‌లైన్‌తో ఎస్సీ కాలనీలో ఇంటింటికి కొళాయి బిగించి ఆదివారం నీటిని వదిలి ప్రారంభించారు. కాలనీ వాసుల నీటి సమస్య దాహార్తిని తీర్చిన శ్రీనివాసవర్మకు చింతపూడి ఎస్సీ కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

'ఉగ్ర'ను ఎమ్మెల్యేగా గెలిపించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాబోయే ఎన్నికలలో ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని టిడిపి మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెలిగండ్లలో ఏర్పాటుచేసిన బూత్ కమిటీ ఇన్చార్జిలతో మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 లో కనిగిరి నియోజకవర్గం నందు ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యే చేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని అందుకు ప్రస్తుతమున్న ప్రతి కార్యకర్త మీ మీ గ్రామాలలో ఉన్న ప్రతి ఓటర్లు కలిసి ఓట్లను టిడిపికి వేసే విధంగా అభ్యర్థించి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా పగడ్బందీగా వ్యవహరిం చాలని కార్యకర్తలు చురుకుగా పనిచేసి రాబోవు నెలరోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ప్రలోభాలకు తావు లేకుండా పనిచేయాలని సూచించారు. ఎన్నికలలో టిడిపి కార్యకర్తలకు మండల నాయ కత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్‌రాజ్, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, కొండు భాస్కర్‌రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినిగా కాశయ్య, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, మండల ప్రధాన కార్యదర్శి కర్నాటి భాస్కర్‌రెడ్డి, వేన్న రమణారెడ్డి, చందా బాల కాశిరెడ్డి, బొబ్బ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ ఎన్డీయేలో చేరిక

విశాలాంధ్ర-అద్దంకి : రాష్ట్ర ప్రయోజనాల కోసమే తెలుగుదేశం ఎన్డీయేలో చేరడం జరిగిందని తెదేపా మైనారిటీ విభాగం అద్దంకి మండల అధ్యక్షులు షేక్ కరీముల్లా అన్నారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ టిడిపి, జనసేన, బీజేపీల పొత్తును స్వాగతిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను అధిగమించి అభివృద్ధి సాధించాలంటే కేంద్ర సహకారం అవసరం కనుకనే చంద్రబాబు పొత్తు నిర్ణయం తీసుకున్నారని మైనారిటీల ప్రయోజనాలను కాపాడటంలో తెలుగుదేశం ఎప్పుడూ వెనక్కి తగ్గలేదని బీజేపీతో పొత్తు పట్ల ముస్లింలు టీడీపీకి దూరమవుతారన్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. 5ఏళ్ళ జగన్ సైకో పాలనలో 10 మంది ముస్లింల హత్య, 46మందిపై దాడులు, దౌర్జన్యాలు గర్హనీ యం అన్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం ఆత్మహత్య, నరసరావుపేటలో ఇబ్రహీం హత్య, పలమ నేరులో మిస్బా ఆత్మహత్య, ఎమ్మిగ నూరులో హాజీరాపై అత్యాచారం, రాజ మండ్రి, సత్తెనపల్లిలో అమానుషాలన్నీ వైసీపీ కిరాతకుల అరాచకాలేనని కరీముల్లా తెలిపారు.

సిద్ధం సభకు బయలుదేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద జరిగిన సిద్ధం బహిరంగ సభకు మండలంలోని కోవిలంపాడు పంచాయితీ సర్పంచి షేక్ బుజ్జి ఆధ్వర్యంలో సుమారు 10 వాహనాల్లో వైయస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం తరలివెళ్లారు. మండలంలోని అయ్యలూరివారిపల్లి, కంభంపాడు, నల్లమడుగుల, అంబవరం, కొత్తపల్లి, డీజీపేట, బోయమడుగుల, పెద గోగులపల్లి, సీఎస్‌పురం, ఉప్పలపాడు, విబైలు పంచా యితీల నుంచి ఆర్టీసీ బస్సులు, స్కూల్ వ్యాన్‌లు, కార్‌లలో భారీ ఎత్తున ర్యాలీతో తరలివెళ్లారు. కోవిలం పాడులో కార్‌ల ర్యాలీని కోవిలంపాడు సర్పంచి షేక్ బుజ్జి జెండా ఊపి ప్రారంభించారు. మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ వాహనాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

ఆంధ్రుల గౌరవాన్ని బీజేపీకి తాకట్టు పెట్టిన వైసీపీ,టీడీపీ

సీపీఐ సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల : ఆంధ్రప్రదేశ్‌కు తీరని ద్రోహం చేసిన బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాల్సిన అధికార వైయస్సార్ పార్టీ, ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం, జనసేన ఢిల్లీ వెళ్లి మరి మోడీ, అమిత్‌షాలకు సాగిలపడి ఐదు కోట్ల ఆంధ్రుల గౌరవాన్ని తాకట్టు పెట్టడం శోచనీయమని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జెల్లి భాగ్య శ్రీధర్ అన్నారు. బాపట్ల పట్టణం సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం కార్యక్రమంలో శ్రీధర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచార సభ తిరుపతి వేదికగా మోడీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని అన్యాయం చేసిందని కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌ను అన్ని విధాల ఆదుకుంటానని 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా ప్రకటిస్తామని, కడపకు ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తామని, వెనుకబడిన ఉత్తరాంధ్ర కు రైల్వే జోన్ ప్రకటిస్తామని, పోలవరం నిర్మాణం పూర్తి చేస్తామని, ప్రత్యేక ప్యాకేజీ లంటూ ప్రకటించి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఎన్నికల్లో ఓట్ల కోసం యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి ప్రతి ఇంటికి 15 లక్షల చొప్పున పంపిణీ చేస్తానని అంటూ అధికారం చేపట్టారని ఇచ్చిన హామీలు మొత్తం మరచిపోయి రైతుల కోసం మూడు నల్ల చట్టాలను తెచ్చి రైతులను బజారుపాలు చేసిన మోడీ పాలనకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీ పురవీధుల్లో ధర్నాలు సంవత్సరం పాటు చేస్తున్నారన్నారు. ప్రత్యేక హోదా సాధన, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణలకు వ్యతిరేకంగా సిపిఐ చేసే పోరాటాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని రానున్న 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి, రాష్ట్రంలో వైయస్సార్ పార్టీని ఇంటికి పంపి ఆంధ్రప్రదేశ్‌ని ఆదు కోవాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, దేవేందర్ రెడ్డి, కంచర్ల యేసు రత్నం పాల్గొన్నారు.

టీడీపీ, జనసేనకు మద్దతు తెలపండి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : జనసేన మండల పార్టీ కార్యాలయాన్ని తెలుగుదేశం జనసేన నాయకులు ప్రారంభించారు. మండల కేంద్రమైన నాగులుప్పలపాడు బస్టాండ్ కూడలిలో ఉన్న జనసేన పార్టీ మండల కార్యాలయాన్ని ఆదివారం సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి ఎన్ విజయ్ కుమార్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు (బాబు), అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, బాపట్ల అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరిలతో కలసి ప్రారంభించారు. తొలుత గ్రామంలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద తెలుగుదేశం జనసేన నాయకులు పూజలు నిర్వహించారు. అక్కడి నుండి జనసేన పార్టీ కార్యాలయం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. కార్యాలయం వద్ద జనసేన పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమానికి జనసేన పార్టీ మండల అధ్యక్షులు భూపతి మురళీమోహన్ అధ్యక్షత వహించారు. అనంతరం ర్యాలీగా సాయిబాబా దేవాలయం వరకు చేరుకొని అక్కడి నుండి కార్లు, ద్విచక్ర వాహనాలతో కనపర్తి వరకు ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి.ఎన్ విజయకుమార్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద మండలం నాగులుప్పలపాడు జనసేన మండల కార్యాలయం ఏర్పాటు శుభ పరిణామమన్నారు. సమన్వయకర్త కందుకూరి బాబు మహిళా నాయకురాలు రాయపాటి అరుణ మాట్లాడుతూ టిడిపి జనసేన పార్టీలతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పి తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అడక స్వాములు అన్నారు. కార్యక్రమంలో జనసేన కార్పొరేటర్ మలగా రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి పెంట్యాల కోటి, చిట్టెం ప్రసాదు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, జనసేన మద్దిపాడు మండల అధ్యక్షులు సున్నా బాలసుబ్రమణ్యం, జనసేన నాయకులు కొంజేటి ధనుష్, తాడి దానమూర్తి, బుర్రి దుర్గ, పందిటి మధుబాబు, తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల భవిష్యత్తే చంద్రబాబు లక్ష్యం

- **టీడీపీ, జేఎస్పీ, బీజేపీ కలయిక చారిత్రక అవసరం**
- **రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలనే చంద్రబాబు సంకల్పం**
- **బెంగళూరులో పర్చూరు వాసుల ఆత్మీయ సమావేశం**

విశాలాంధ్ర - మార్టూరు : తెలుగు ప్రజల భవిష్యత్తే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.ఆదివారం బెంగళూరులోని ఎస్.కే.జీ కళ్యాణ మండపంలో పర్చూరు ప్రజలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్వంసం అరాచకం దోపిడీ పాలనలో రాష్ట్రం ధ్వంసం అయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల భావితరాల భవిష్యత్తు కోసం చంద్రబాబు అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రతి ఒక్కరు ఆయనకు అండగా ఉండాలన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీల కలయిక చారిత్రాత్మకమైందన్నారు. రాష్ట్రం ప్రగతి కోసం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలందరూ ముక్తకంఠంతో హర్షిస్తున్నారన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీల కూటమిని పార్టీ సభ్యులుగా ప్రతి ఒక్కరం స్వాగతిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో నెలకొన్న క్లిష్టపరిస్థితుల ఆధారంగా అధినేత చంద్రబాబు నాయుడు పొత్తు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. వైసీపీ నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు తెలుగుదేశం,జనసేన,బీజేపీల కలిసి పోటీ చేయనున్నాయని చెప్పారు. జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంక్షోభం లోకి నెట్టబడిందన్నారు. అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చింది ఈ జగన్ రెడ్డి ప్రభుత్వమే అన్నారు.కులంతో సంబంధం లేకుండా బీసీలు,ఎస్సీ,ఎస్టీలపై దాడులు జగన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగాయన్నారు.వైసీపీ పాలనలో ప్రభుత్వం అంటే కేవలం జగన్ రెడ్డి, విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణరెడ్డి, ధనుంజయ్ రెడ్డిగా మారిందని విమర్శించారు.ఈ ప్రభుత్వంలో బీసీలను ఎంత హీనంగా చూశారో వైయస్సార్సీపి బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణ మూర్తి మాటల్లోనే విన్నాం అన్నారు.బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటిదన్నారు. మొన్న జరిగిన జయహో బీసీ కార్యక్రమం ద్వారా మరోసారి రుజువైందని పేర్కొన్నారు.ఇంత అరాచక జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపేందుకు మూడు పార్టీలు కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నాయని వివరించారు.తెలుగుదేశం పార్టీపై కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలకు కూడా నమ్మకం కలిగిందని,అందుకే కేంద్రమే పొత్తులకు ఆహ్వానించిందన్నారు. తెలుగు ప్రజల కోసం,ఆంధ్రప్రదేశ్ అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ సంకల్పించిన మహాయజ్ఞానికి ఇటు జనసేనతో పాటు,బీజేపీ కూడా కలిసి వస్తోందన్నారు. అధినేత నారా చంద్రబాబు నాయుడు దార్శనిక పాలన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రక్షగా ఉంటుందన్నారు. ప్రతి ఓటరు వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కొని రాష్ట్ర ప్రగతికి తమ వంతు కర్తవ్యం గా పనిచేయాలన్నారు. ఓటు అనే వజ్రాయుధంతో అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు.అక్రమమార్గంలో గెలవాలని లక్ష్యంతో వైసీపీ ఓట్ల తొలగింపు కుట్రలకు పాల్పడిందన్నారు. ఎంతో చాకచక్యంతో వారి కుట్రలను తిప్పి కొట్టామన్నారు.ప్రతి ఒక్కరూ ఓటు అనే వజ్రాయుధాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.యువ ఓటర్లు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం ఓటు వేయాలన్నారు. వైసీపీ పతనానికి నూతన ఓటరు ఓటే నాంది పలకాలన్నారు.పరిశ్రమలన్నీ పక్కదారి పట్టాయని అభివృద్ధిలో రాష్ట్రం 10వెనక్కి పోయిందన్నారు.రాష్ట్రం గాడిలో పడాలన్న యువతకు ఉపాధి లభించాలన్న చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.ప్రతి ఒక్కరు చంద్రబాబును బలపరిచి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడాలన్నారు.

ఘన స్వాగతం : బెంగళూరులో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిర్వహించిన ఆత్మీయ సమావేశం అంగరంగ వైభవంగా జరిగింది. పర్చూరు వాసులంతా ఏకమై తమ గళాన్ని వినిపించారు.రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని వారు ఏ కరువు పెట్టారు. రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటామని ప్రతిజ్ఞ పూనారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు తమ సిద్ధంగా ఉన్నామని అరాచక వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపుతామన్నారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం పలికారు. హారతులు ఇచ్చి పూల వర్షం కురిపించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి,విగ్రహానికి ఎమ్మెల్యే ఏలూరి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు టీడీపీ ఫోరం పర్చూరు నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మణ్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమ్మి మహేష్,అనిల్,మధు, లక్ష్మీనారాయణ, రాఘవేంద్రరావు, సురేష్,రాజేష్, శివ, శివరాం, తిరుపతయ్య పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ఎన్ఎస్‌పి కాలనీలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ బద్రీనాథ్ అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దర్శి నియోజకవర్గం బహుజనుల ఉద్యోగ సంఘం గౌరవ ప్రతినిధి ముండ్లమూరు పంచాయతీరాజ్ ఇంజనీరు మొగలి వెంకటేశ్వర్లు ఆర్థిక సాయంతో త్వరలో పబ్లిక్ పరీక్షల్లో రాయబోతున్న పదో తరగతి 70 మంది విద్యార్థులకు రాత పరీక్ష మెటీరియల్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడమల ఆరోహణ బాబు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన సంఘం నియోజకవర్గ ప్రతినిధి అట్లూరి రామారావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల కాలం నుండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల మేరకు పేద విద్యార్థులకు సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ముందు తరాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలతో పాటు బహుజన సమాజ సహాయ సహకారాలు కూడా ఎంతో అవసరమని అంబేద్కర్ ఆశయాలను త్యాగాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం దర్శి ముండ్లమూరు ప్రతినిధులు కే కోటేశ్వరరావు కే శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

బహుజన భేరిని విజయవంతం చేయండి: ప్రభుదాస్

విశాలాంధ్ర-వెలిగండ్ల : బహుజన భేరి మహాసభను విజయవంతం చేయాలని బిఎస్పీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ తాతపూడి ప్రభుదాస్ అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి పిలుపు మేరకు ఈ నెల 15వ తేదీన విజయవాడ విద్యాధరపురం లేబర్ కాలనీ గ్రౌండ్‌లో సాయంత్రం 4 గంటలకు బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ కాన్షీరాం జయంతి సందర్భంగా బహుజనభేరి మహాసభను జయప్రదం చేయాలని బహుజన భేరి మహాసభకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ మాయావతి, ముఖ్యఅతిథిగా నేషనల్ కోఆర్డినేటర్ ఆకాష్ ఆనంద్, విశిష్ట అదితిగా రాజ్యసభ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ రామ్ జి గౌతమ్ తదితరులు పాల్గొంటారని బహుజన బేరి మహాసభ త్వరలో జరగబోయే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ బహుజనుల ఐక్యతను బలంగా చాటడానికి ఈ బహుజనభేరి మహాసభ నాంది పలుకుతుందని అన్నా రు. బహుజన భేరి మహాసభను కనిగిరి నియోజకవర్గంలోని బహుజన సమా జ్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ వారసులు విద్యార్థులు కవులు కళాకారులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని నియోజకవర్గ ప్రజలకు ప్రభుదాస్ విజ్ఞప్తి చేశారు.

సావిత్రిబాయిపూలేకు ఘన నివాళులు

విశాలాంధ్ర-అద్దంకి: భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాల నందు ఏ.పి ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భముగా ఐక్యవేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన తోటి మహిళలకు విద్యను అందించి వారి జీవితాలను తీర్చిదిద్దారన్నారు.వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ బాల్య వివాహాలను వ్యతిరేకించి తన భర్త జ్యోతిరావు పూలే ఆశయాలే స్ఫూర్తిగా తీసుకొని సమాజహితం కోసం చివరి వరకు కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు.

జన ఘోష...

- బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షణ
- ప్రైవేటు వాహనాలు దిక్కు
- నిర్మానుష్యంగా పోలీస్ స్టేషన్లు

విశాలాంధ్ర-కనిగిరి : బాపట్ల జిల్లా మేదరమెట్ల సిద్ధం సభ జరుగుతుండటంతో కనిగిరి నియోజకవర్గ ప్రజలకు నరకం ఏమిటో చూశారు. కనిగిరి, పామూరు డిపోలోని ఆర్టీసీ బస్సుల్లో శుభ భాగం సిద్ధం సభకు తరలి వెళ్లడంతో ప్రయాణికులు అల్లాడిపోయారు. గ్రామాలకు వల్లే ప్రయాణికులు బస్సుల కోసం గంటల తరబడి పడిగాపులు కాసారు. ఎంతకు బస్సులు రాకపోవడంతో కాలిన దకన కొందరు ఆటోలు ఎక్కి ఇంకొందరు స్వగ్రామాలకు వెళ్లారు. మరికొందరు ప్రయాణాలను వాయిదా వేసుకుని ఇంటికి తిరుగు ముఖం పట్టారు. కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి, వెలిగండ్ల, హనుమంతునిపాడు, సిఎస్పురం, పామూరు, పీసీపల్లి మండలాల్లోని ప్రజలు రాకపోకలకు ఆర్టీసీ బస్సులు లేక ఇక్కట్లు పడ్డారు. ప్రయాణికులు ఆటోలను, జీపులను ఆశ్రయించడంతో ఆటో డ్రైవర్లు అధిక చార్జీలను వసూలు చేసుకున్నారు. ప్రతిరోజు నిత్యం వేల మంది ప్రజలు నియోజకవర్గ ప్రాంతమైన కనిగిరికి ఆర్టీసీ బస్సులో ప్రయాణాలు చేస్తుంటారు. కనిగిరి నుంచి పామూరు, సిఎస్పురం, ఒంగోలు, పొదిలి, విజయవాడ, మార్కాపురం, గిద్దలూరు, శ్రీశైలం గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఇక్కట్లు అంతా ఇంకా కావు. గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉన్న కొన్ని బస్సులు రాకపోవడంతో ఆటోలో ప్రయాణాలు చేశారు.

బోసిపోయిన పోలీస్ స్టేషన్‌లో: పోలీసులు ఫిర్యాదుదారులతో సందడిగా ఉండే పోలీస్ స్టేషన్లో మనుషులే లేక మౌన గంభీర ముద్ర దాల్చాయి. కనిగిరి, హనుమంతునిపాడు, పామూరు పోలీస్ స్టేషన్లో ఎప్పుడు ఫిర్యాదుదారులతో రద్దీగా ఉండేవి. సిద్ధం సభ బందోబస్తుకు పోలీస్ స్టేషన్లోని పోలీస్ సిబ్బంది వెళ్లిపోవడంతో నిర్మానుష్యంగా మారాయి. కనిగిరి, హనుమంతుడిపాడు పోలీస్ స్టేషన్లో ప్రతిరోజు పెద్ద సంఖ్యలో ఫిర్యాదుదారులు ఉండి తమకు జరిగిన అన్యాయాన్ని సిఐ, ఎస్ఐకి చెప్పుకునే వాళ్ళు.. అయితే సిద్ధం బందోబస్తుకు పోలీసులు పెద్ద సంఖ్యలో వెళ్లడంతో శనివారం, ఆదివారం ఫిర్యాదుదారులు రాక నిర్మానుష్యంగా మారాయి. అయితే త్వరలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్ష పత్రాలు పోలీస్ స్టేషన్లకు రావడంతో ఉపాధ్యాయులు ప్రశ్నాపత్రాలను స్ట్రాంగ్ రూంలో ఉంచడానికి వచ్చారు.

సుబ్బాయమ్మ రచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం

పుణ్యభూమి పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర-అద్దంకి: కవయిత్రి ఐ.వి.సుబ్బాయమ్మ రచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సాహితీ మిత్రమండలి అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అన్నారు.ఆదివారం స్థానిక మారంవారి సేవాసదన్ నందు సాహితీ మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రముఖ కవియిత్రి ఐ.వి. సుబ్బామయ్యకు ఆత్మీయ పురస్కార కార్యక్రమం జరిగింది. లక్కరాజు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సన్మాన గ్రహీత పరిచయాన్ని కుందారపు సుబ్బారావు గావించారు.కవియిత్రీ సుబ్బాయమ్మ రచించిన పుణ్యభూమి పుస్తకాన్ని సాహితీ మిత్రమండలి సభ్యులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ కవయిత్రి సుబ్బాయమ్మ మనదేశం కోసం జీవితాల్ను త్యాగం చేసిన దేశభక్తుల్ని గురించి సరళసుందరంగా నేటి యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా కవితలు రాశారన్నా రు. సుబ్బాయమ్మ రచనలపై వాసణాసి రఘురామ శర్మ,గాడేపల్లి దివాకరదత్తు, ఇల పావు లూరి శేషతల్పసాయి,లక్కరాజు శ్రీనివాసరావులు సభికులకు వివరించారు. అనంతరం కవయిత్రి సుబ్బాయమ్మకు సాహితీ మిత్రమండలి సభ్యులు ఆత్మీయ పురస్కారంతో ఘనంగా సత్కరించారు.

టీడీపీలో చేరిన 144 వైసీపీ కుటుంబాలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వైకాపా అసమర్ధ పాలనకు విసిగిత్తి వందలాదిమంది తెదేపాలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే మరియు కనిగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం హెచ్ఎంపాడులో ఏర్పాటుచేసిన సమావేశంలో మండలంలోని 15 పంచాయతీల్లో వైకాపాకు చెందిన 144 కుటుంబాలు ఉగ్ర నరసింహారెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరపతిరెడ్డి ఆధ్వర్యంలో తెదేపా తీర్థం తీసుకున్నాయి.ఈ సందర్భంగా ఉగ్ర వారికి కండువలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకముతో పార్టీలో చేరుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలానే ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని అలానే ప్రతి కార్యకర్త ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అలానే ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలను గమనిస్తూ ప్రజాధరణతో ముందుకు దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,గాయం రామిరెడ్డి, చావలి వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి రఘునాథ్ కాశిరెడ్డి, బెంగళూరు రైల్వే కాంట్రాక్టర్ గంటా శ్రీనివాసులురెడ్డి, టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వా రంగసాయి యాదవ్, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, కోటపాటి శేషయ్య, చీకటి వెంకట సుబ్బయ్య, సర్పంచ్ కూడలి దశరథ, గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, పెంచికల రామకృష్ణ,మాజీ ఎంపీటీసీ పెన్నా గురవయ్య, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, బాల నారాయణ యాదవ్, బాలసాని కోటయ్య, మాసేపోగు ఎర్రయ్య, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, యలనాటి చిన్న కోటయ్య, దేవిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, బలరాం, మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలిన నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి బాపట్ల జిల్లా కొరిస పాడుమండలం మేదరమెట్ల వద్ద తలపెట్టిన నాలుగవ సిద్ధం సభకు వైయస్సార్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, ఎర్రగొండపాలెం నియోజకవర్గ తాటిపర్తి చంద్రశేఖర్ అభిమానులు, జగనన్న అభిమానులు ఆదివారం తరలివెళ్లారు. ఎర్రగొండ పాలెం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దోర్నాల మండల నుండి గంట వెంకట రమణారెడ్డి, ఎంపీపీ గుమ్మా పద్మజ యల్లేష్, మరియు బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి గుమ్మ యల్లేష్, ఆధ్వర్యంలో దోర్నాల మండలం నుండి 26 బస్సులు, వాహనాలపై పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు. దోర్నాల మండలం నుండి, బొమ్మలాపురం ఎంపీటీసీ భర్త పొందుగుల వెంకటరెడ్డి, కిక్కురి నారాయణరెడ్డి, చిన్న దోర్నాల దూదేకుల డైరెక్టర్, జంకె సుబ్బారెడ్డి, చిన్నగుడిపాడు సర్పంచ్ వల్లపునేని పవన్ కుమార్, జమ్మి దోర్నాల సర్పంచ్ రామయ్య, నాయకులు వెళ్లారు.

విద్యతోనే భవిష్యత్తు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : విద్యాభ్యాస సమయంలో ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధా సక్తులతో విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మండల విద్యాశాఖాధికారి పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. మండలంలోని దేవాంగపురిలో ఉన్న భట్ట వీరన్న అండ్ బీరక నాగయ్య ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలలో ఎంఈఓ సుధారాణితో కలసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

- వివక్ష అంతం అయితేనే సమానత్వం

- విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్

విశాలాంధ్ర-ఒంగోలు : స్త్రీ పురుషుల మధ్య హెచ్చుతగ్గులు తేడాలు అంతమైనప్పుడే సమానత్వం సిద్ధిస్తుందని విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ బి.విజయభాస్కర్ పేర్కొన్నారు. అసోసియేషన్ ఆఫ్ ప్రవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్, ఆంధ్రప్రదేశ్ విద్యావంతుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలు శ్రీహర్షిణి డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్విస్ ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ రేవతి అధ్యక్షత వహించగా, ఆర్జెడి విజయభాస్కర్, సింగరాయకొండ పిఎస్సిఏ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ శాంతకుమారి, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శ్రీదేవి, దంత వైద్యులు డాక్టర్ సింగ్, శ్రీ నాగార్జున విద్యాసంస్థల సెక్రటరీ వి. వసంత లక్ష్మి, బిఎఅండ్‌కేఆర్ విద్యాసంస్థల సెక్రటరీ బూచి అంజమ్మ, ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కే. అనిల కుమారి, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.రవి, శ్రీ హర్షిణి విద్యా సంస్థల డీన్ దాడి ఆంజనేయులు, అసోసియేషన్ గౌరవ కార్యదర్శి, ఏబీఎం కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ టిఎస్.ఎస్ సింగ్ మహిళా సాధికారత గురించి ప్రసంగించారు. సంచాలకులుగా లెక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీవాణి, గాయత్రి, ప్రభావతి, సాల్మన్ నల్లగట్ల, జాన్ సామ్యూల్, ఏ.బ్రహ్మయ్య, సాయి రాజేష్, రిచర్డ్స్, డాక్టర్ నూకతోటి రవికుమార్, ఏ. క్రిష్టఫర్, మహేశ్వ రాచారి, పిఎస్సిఏ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, టి. శ్రీని వాస్, మాల్యాద్రి, చిరంజీవి, సుేంద్ర, సన్నిబాబు, శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్ వ్యవహరించగా పలు రంగాలకు చెందిన 30 మందికి మహిళలను సత్కరించారు.

స్పెషల్ బస్‌లతో ఆదాయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చీరాలకు దగ్గరలో ఉన్న శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా చీరాల బస్ స్టేషన్ నుండి పల్నాడు జిల్లా కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వెళ్లారు. వారి సౌకర్యార్థం శుక్రవారం నుండి శనివారం వరకు 45 స్పెషల్ బస్సులను చీరాల నుండి నడిపారు. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా ఏడు లక్షల నలభై వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు డిపో మేనేజర్ జె.శ్యామల తెలిపారు.

సిద్ధం సభకు తరలిన వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర - బల్లికురవ : అద్దంకి నియోజకవర్గ పరిధిలోని మేదరమెట్ల సమీపంలోని పి.గుడిపాడులో ఆదివారం జరిగిన ఆఖరి సిద్ధం సభకు అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమిరెడ్డి సారథ్యంలో మండలం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. 200 బస్సులు 50 కార్లు 500 బైకులతో మండలం నుంచి సుమారు 15 వేల మంది దాకా వైకాపా శ్రేణులు నూతన ఉత్సాహంతో సిద్ధం సభకు తరలి వెళ్లారు.

బాలికల విద్య కోసం

సావిత్రిబాయి విశేష కృషి

విశాలాంధ్ర - బాపట్ల : సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మండల ఆఫీస్ ఆవరణంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి దంపతుల విగ్రహాలకు బి.టి.ఎ. వి.సీ.కే, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు ఆమె విగ్రహానికి పూలమాల వేసిన అర్పించారు. యనమల భాస్కర్ గౌడ్, ఉప్పల వెంకటేశ్వర్లు. ఏకే రాజు, విగ్రహ దాత కత్తి శామ్యూల్ పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రస్వాముల కళ్యాణోత్సవం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆలయ సింగిల్ ట్రస్ట్ చైర్మన్ నేరెళ్ల సాంబశివరావు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులైన రవిశర్మ, కృష్ణ శర్మ, సాయి మోహన్, భార్గవ శర్మల మంత్రోచ్చారణలతో శాస్త్ర యుక్తంగా, సాంప్రదాయ బద్ధంగా స్వాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని కనుల విందుగా వందల మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ముందుగా భద్రకాళి మాత, వీరభద్ర స్వాములవారి కథ సారాంశాన్ని భక్తులకు కన్నులకు కట్టినట్లుగా వేద పండితులు వివరించారు తదుపరి కార్యక్రమాలు అన్నింటిని వేద పండితులు కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామంలోని మహిళలు, పురుషులతో ఆలయమంతా కిక్కిరిసిపోయింది కళ్యాణోత్సవం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ భారీ స్థాయిలో అన్న వితరణ జరిగింది. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, సింగిల్ ట్రస్ట్ చైర్మన్ నేరెళ్ల సాంబశివరావు, వారి సోదరుడు మల్లికార్జున రావు, ఉభయ దాతలు నేరెళ్ల వెంకటేష్ కుమార్, నేరెళ్ల కార్తీక్, వారి బంధుమిత్రులు, స్వాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బాపట్ల భవిష్యత్తుకు టీడీపీకే ఓటు వేయండి

- భాగ్యనగరంలో వేగేశన ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల ఉజ్వల భవిష్యత్తుకు టీడీపీకి ఓటు వేయాలని టీడీపీ బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ పిలుపు నిచ్చారు. హైదరాబాద్‌లోని మియాపూర్‌లో విశ్వనాథ్ గార్డెన్స్‌లో బాపట్ల నుండి హైదరాబాద్‌లో నివసిస్తున్న బాపట్ల వాసులతో టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులార్పించారు. ఈ సందర్బంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ వైసిపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఓటు అనే ఆయుధంతో వైసిపీ అరాచక పాలనకు స్వస్తి చెప్పాలన్నారు. బాపట్ల భవిష్యత్ కోసం తెలుగుదేశంపార్టీ కి ఓటు వేసి టీడీపీ, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనని గెలిపించాలని కోరారు. రాబోయే 5 సంవత్సరాలు ఒక మంచి వ్యక్తి ఓటు వేశాము అనే విధంగా పని చేస్తానన్నారు. అవినీతిని నా ఇంటి గేటును కూడా తాక నివ్వనని హామీ ఇచ్చారు. ప్రజలు మెచ్చేలా మంచి పరిపాలన చేస్తానన్నారు. ఒక్కసారి ఆలోచించండి, ఒక్కసారి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ బాపట్లలో ఎక్కడ చుసిన వైసిపీ ప్రభుత్వం ప్రజల నుండి దోచుకోవడం, దాచుకోవడం చేశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ జనసేన సంకీర్ణ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని చదలవాడ గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు ఆదివారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. చదలవాడ వైసీపీ నాయకురాలు మాజీ ఎంపీటీసీ మద్దిల రాంబాబు, మాజీ వార్డు నెంబర్ దాసరి హనుమంతరావు కొప్పోల్ బుజ్జిలను సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ బియన్ విజయ్ కుమార్ టీడీపీ కండువా కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి సురేష్, నెప్పల శివకృష్ణ, గుమ్మా వేణు, వలసియ్య, వెంకట్రావు, బాలాజీ, సత్యనారాయణ, యానాదిరావు, సాయి, రవి, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-చీమకుర్తి : ప్రకాశం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మరియు దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మరియు సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో మేదరమెట్లలో జరగబోయే సిద్ధం కార్యక్రమానికి వెళ్తున్న బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. చీమకుర్తి పట్టణ అద్యక్షులు క్రిష్టిపాటి శేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు పడిమి వెంకటేశ్వర్లు, పట్టణ జెసిఎస్ అధ్యక్షులు మంచా హరికృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నేడు ఈదుమూడిలో విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఈదుమూడి గ్రామంలోని ఆర్ఓ ప్లాంట్ వద్ద నూతనంగా నిర్మించిన బస్సు షెల్టర్, వైఎస్ఆర్ విగ్రహాన్ని సోమవారం ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ నందిగం సురేష్, మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు తదితరులు హాజరవుతారని తెలిపారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

- సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదిన ఉదయం 10.30 గంటలకు గుంటూరులో జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు సీఆర్ నగర్ కార్యదర్శుల సమావేశం ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అగ్రిగోల్డ్ బాధితు లకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాక ముందు ఆరు నెలల్లో బాధితులకు పూర్తి న్యాయం చేస్తానన్న జగన్‌మోహన్‌రెడ్డి ఆ హామీని విస్మరించారన్నారు. చివరి బాధితునికి చివరి రూపాయి వచ్చే వరకు వారికి అండగా సీపీఐ నిలబెడుతుందని అన్నారు. అగ్రి గోల్డ్ బాధితులకు కూడా ఓట్లు ఉన్నాయని, వారికి తగిన న్యాయం జరుగని పక్షంలో రానున్న ఎన్నికలలో తమ ఓటుతో వైసీపీ ప్రభుత్వానికి బుద్ది చెబుతారని హెచ్చరించారు. సమావే శంలో సీపీఐ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవా నాయక్, సుభాష్ చంద్రబోస్, మేరీ, మస్తాన్, శ్రీను, బాబు, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'చదవడం నాకిష్టం'

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖ గ్రంథాలయం టంగుటూరు వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు చదవడం నాకిష్టం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్‌రాజ్ తెలిపారు. ప్రతి ఆదివారం విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు చదవడం పట్ల ఆసక్తి పెంపొందించడానికి ప్రతి ఆదివారం చదవడంపై వారికి పోటీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హర్షిని కాలేజీ విద్యార్థిని డి. ప్రియాంకకు పుస్తక పఠనంలో ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన రాజు మాట్లాడుతూ టంగుటూరు వాసు వాస్తవ్యులు,గ్రామస్తులు తమ పిల్లలను ప్రతి ఆదివారం తప్పనిసరిగా గ్రంథాలయంలో జరుగుతున్న చదవడం నాకిష్టం కార్యక్రమానికి పంపాలని కోరారు.

సిద్ధం సభకు తరలిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పీసీపల్లి : బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం మేదరమెట్ల వద్ద ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన నాలుగవ సిద్ధం సభకు పీసీపల్లి మండల వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు దద్దాల అభిమానులు జగనన్న అభిమానులు ఆదివారం తరలి వెళ్లారు. బస్సులు కార్లు ఇతర వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జై జగన్ నినాదాలతో గ్రామాలలో మార్మోగాయి అనంతరం మండల వైసీపీ ముఖ్య నాయకులు వాహనాను జండా ఊపి సిద్ధం సభకు తరలివెళ్లారు.

కనిగిరి ఐ కిడ్స్ విద్యార్థుల విహారయాత్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి హై కిడ్స్ విద్యార్థులు ప్రిన్సిపల్ షేక్ షరీఫ్ అధ్వర్యంలో ఆదివారం మార్కాపురం పట్టణంలోని వాటర్ పార్కు విహారయాత్రకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఈ వాటర్ పార్క్ నందు చిన్నారులు స్విమ్మింగ్ ఫూల్‌లో చాలా సంతోషంగా స్విమ్మింగ్ చేసి వేసవి తాపం నుండి ఉపశమనం పొందడం జరిగింది. వాటర్ నిచ్చెనలో జారడం, ఈత కొట్టడం వంటివి చిన్నారులకు చాలా ఆనందాన్ని కలిగించింది. అనంత రం డాన్స్‌లతో చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వరలక్ష్మి, ఉషారాణి, గీతా, కనకదుర్గ, సాబిరా, జబీనా, నాగ లక్ష్మి, సంధ్య, ప్రియదర్శిని, రమణ, అమీరున్ జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి గయాజ్ పాల్గొన్నారు.

తెలుగు ప్రొఫెషనల్ విన్స్ కమిటీ

విశాలాంధ్ర-చీమకుర్తి : సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్స్ కమిటీని బివన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. నియోజకవర్గ అధ్యక్షుడిగా మన్నం రామకృష్ణ, చీమకుర్తి పట్టణ ప్రధాన కార్యదర్శిగా పి.చంద్ర, చీమకుర్తి మండల ప్రధాన కార్యదర్శిగా నల్లూరి వెంకటేశ్వరరావు, సంతనూతలపాడు మండల ప్రధాన కార్యదర్శి తిరుమలరాజా హరిప్రసాద్, మద్దిపాడు మండల ప్రధాన కార్యదర్శిగా కారుమూడి అశోక్, నాగులుప్పలపాడు మండల ప్రధాన కార్యదర్శి రావిపాటి హరీష్, నియమించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రొఫెషనల్ వింగ్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముదిరాజులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : ముదిరాజులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం ఆర్కే గ్రాండ్స్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కనిగిరి నియోజకవర్గ ముదిరాజుల ఆత్మీయ సమావేశానికి ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముదిరాజులు రాబోయే ఎన్నికల్లో టీడీపీ గెలుపునకు కృషి చేయాలన్నారు. ముదిరాజుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా నన్నారు. రాజకీయంగా తగిన ప్రోత్సాహాన్ని అందిస్తానన్నారు. కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ముదిరాజులంతా కలిసికట్టుగా ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేటీఆర్ విద్యాసంస్థల అధినేత కుందూరు తిరుపతి రెడ్డి, తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ పి ఎల్ రావు ముదిరాజ్ , తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ముదిరాజ్ ప్రకాశం జిల్లా కన్వీనర్ పందిళ్ళపల్లి శ్రీనివాసులు ముదిరాజ్, పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశం బీసీ సాధికార సమితి ముదిరాజ్ స్టేట్ మెంబర్ ప్రకాశం జిల్లా ఈర్ల విజయ రామరాజు ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ బీసీ సాధికారక స్టేట్ కన్వీనర్ పిఎల్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావలసిన అవసరం ఎంతైనా ఉందని, సీఎం జగన్మోహన్ రెడ్డి సైకో పాలను తుది ముట్టించే సమయం ఆసన్నమైనదని అన్నారు. కనిగిరి నియోజకవర్గం ముదిరాజులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఉగ్ర గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ సాధికారిక ప్రకాశం జిల్లా ముదిరాజ్ స్టేట్ మెంబర్ ఈర్ల విజయరామరాజు కనిగిరి నియోజకవర్గ బీసీ సాధికారిక సమితి (ముదిరాజ్) నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా వెలిగండ్ల మండలానికి చెందిన నరేంద్ర, కనిగిరికి చెందిన పేరుబోయిన పుల్లారావులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ కావేటి సుబ్బయ్య, ఇండ్లా కోటేశ్వరావు, ఐఎస్ఆర్, ఇండ్లా నరసింహులు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు వీర్ల కిషోర్, దేవిరెడ్డి పరుశురాం, తుమ్మగుంట టిడిపి నాయకులు ఈర్ల బాల గుర్రప్పడు,ఈర్ల రామకృష్ణ, మాసిపల్లి రామయ్య, అనంత నారాయణ, వీరబోయిన రాయుడు, ఈర్ల రామరాజు, ఈర్ల నాగరాజు, మాసిపల్లి భీముడు మొదలగు వారు పాల్గొన్నారు.

గిద్దలూరులో టీడీపీదే విజయం : ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీదే విజయం అని గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. గిద్దలూరు పట్టణం, నంద్యాల రోడ్డులోని చీతిరాల కళ్యాణ మండపంలో అశోక్‌రెడ్డి అధ్యక్షతన గిద్దలూరు పట్టణం మరియు గిద్దలూరు మండలంలోని 8, 9, 10 క్లస్టర్ల పరిధిలోని యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు కుటుంబ సాధికార సారధులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు అభివృద్ధికి అవినీతికి జరిగే యుద్ధమని, రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జరగాలంటే తెలుగుదేశం జనసేన పార్టీలతోనే సాధ్యమని, క్షేత్ర స్థాయిలో టీడీపీ కార్యకర్తలు కష్టపడి ఓటర్లను తెలుగుదేశం వైపు మరల్చి ప్రతీ బూత్‌లో టీడీపీకి మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు టీడీపీ జనసేనల ఉమ్మడి అభ్యర్థిగా తానే పోటీ చేస్తున్నానని ప్రతీ ఒక్కరూ తన గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ , మండల క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు , కుటుంబ సాధికార సారథులు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ఎమ్మెల్యే టిక్కెట్టుపై ఉత్కంఠ

విశాలాంధ్ర-మార్కాపురం : పశ్చిమ ప్రకాశంలో డివిజన్ కేంద్రమైన మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై ఉత్కంఠత కొనసాగుతుంది. మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిగా మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కొనసాగుతున్న విషయం తెలిసిందే. మొదటి జాబితాలో కందుల పేరు వస్తుందని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురు చూశారు. అయితే ఆ జాబితాలో లేకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై నేటికీ స్పష్టత రాకపోవడంతో ఆ పార్టీ కేడర్ కొంత ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా తాజాగా మార్కాపురం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే రేసులో హైదరాబాదులో నివాసం ఉంటున్న మార్కాపురం ప్రాంతానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త రావిక్రింది కోటేశ్వరరావు అలియాస్ లండన్ కోటి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. రాష్ట్ర పార్టీ నాయకులు లండన్ కోటిని పిలిపించుకొని ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై చర్చించినట్లు తెలుస్తుంది. అలాగే ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి కుటుంబం నుండి అటు ఎంపీగా ఇటు ఎమ్మెల్యేగా పోటీ చేస్తారన్న ప్రచారం కూడా జోరుగా సాగుతుంది. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పోటీ చేస్తుండటంతో అదే సామాజిక వర్గానికి చెందిన రావిక్రింది కోటేశ్వరరావు అభ్యర్థిత్వం పట్ల టీడీపీ పరిశీలిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఈ నెల 11వ తేదీన చంద్రబాబు పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటనకు రావాల్సి ఉండగా అనివార్య కారణాల వలన రద్దయిన విషయం తెలిసిందే. చంద్రబాబు పర్యటన సాఫీగా జరిగివుంటే పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, గిద్దలూరు, దర్శి నియోజకవర్గాలకు సంబంధించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వాలపై ఒక నిర్ణయానికి వచ్చి వుండేవాళ్లని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఏదేమైనప్పటికీ వైసీపీకి పట్టుకొమ్మగా ఉన్న పశ్చిమ ప్రకాశంపై తెలుగుదేశం పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది.

సిద్ధం సభకు తరలిన గంటా సైన్యం

విశాలాంధ్ర-పామూరు : సమరానికి మేము సిద్ధం అంటూ మండలంలోని వగ్గంపల్లి గ్రామం నుండి గంటా రమణయ్య ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో సిద్ధం సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా గంటా రమణయ్య మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో అద్దంకి నియోజకవర్గం మేదరమెట్ల వద్ద జగనన్న సిద్ధం సభ జరుగుతుందని, రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలు భారీ సంఖ్యలో హాజరవుతున్నారన్నారు. కే చెన్నకేశవులు, చిలంకూరు మాజీ సర్పంచ్ జి భాస్కర్, ఆర్ మాచర్ల, కే వేబు,, జి మధు, కే నాగేష్, ఎన్ నాగార్జున, కే రామసుబ్బారెడ్డి, కే శాంసన్ , ఆధ్వర్యంలో సభకు బయలుదేరారు.

పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలి

- డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు

విశాలాంధ్ర - బాపట్ల : పిల్లలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సోషల్ మీడియాకు సాధ్యమయినంత వరకు దూరంగా ఉంచాలని ప్రఖ్యాత మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు చెప్పారు. ఆదివారం ఎకో హౌస్‌లో మానవత ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలపై సమాజ ప్రభావం కూడా అధికంగా ఉంటుందని,మరి అటువంటి పరిస్థితుల్లో వారికి మంచి చెడుల గురించి చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులు,ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి మానవతా బాపట్ల శాఖ అధ్యక్షులు డాక్టర్ బి.శరత్ బోస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రఖ్యాత వైద్యులు,డాక్టర్ ఇనజ కుమారి,గైనకాలజిస్ట్ డాక్టర్ మీనా,యోగ శిక్షకులు శైలజ పాల్గొన్నారు.మానవత మహిళా విభాగ కన్వీనర్లు పద్మజ,అనంత కుమారి, ప్రసన్న,నాగలక్ష్మి కార్యక్రమాన్ని నిర్వహించారు.డాక్టర్ ఇనజ కుమారిని సన్మానించారు.మహిళలకు ఈ సందర్భంగా పలు పోటీలు నిర్వహించి,బహుమతులను అందజేశారు.